# గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

విశ్వంభర,మహబూబాబాద్:

సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ).అనిల్ కుమార్ , అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సోమవారం మొత్తం ( 72 ) దరఖాస్తులు వచ్చాయని అందులో అందులో రెవిన్యూ శాఖ 35, మున్సిపాలిటీ 13, పంచాయతీ రాజ్ శాఖ 05, జిల్లా అభివృద్ధి సంస్థ 05, గృహ నిర్మాణ శాఖ 03, గిరిజన సంక్షమ శాఖ 02 చొప్పున వివిధ శాఖలకు దరఖాస్తులు వచ్చాయి. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన పర్వతపోజు సుమలత తాను క్రాఫ్ట్ కోర్సు పూర్తి చేసి ఖాళీగా ఉంటున్నానని తనకు కంబాలపల్లి పాటశాలలో ఖాళీగా ఉన్న క్రాఫ్ట్ టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని జగ్జీవన్ రాం నగర్ కాలనీ కి చెందిన అనంతుల కళ్యాణి మొదటి జాబితాలో తన పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని అట్టి మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు ను ఇప్పించాలని కోరారు.సీరోలు మండలం కాంపెల్లి గ్రామానికి చెందిన బానోత్ ప్రవీణ్ తనకు గత సంవత్సరం గిఫ్ట్ డీడ్ క్రింద భూమి రిజిస్ట్రేషన్ అయిందని అట్టి భూమి యొక్క పాసు పుస్తకాలని ఇప్పించాలని కోరారు.గూడూరు మండలం నాయకపల్లి గ్రామానికి చెందిన కోడి స్రావంతి తనకు వికలాంగుల సర్టిఫికేట్ వచ్చి 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇంత వరకు వికలాంగుల పెన్షన్ పొందట్లేదని అట్టి వికలాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరారు.ఈ ప్రజా వాణి కార్యక్రమంలో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.మధుసూదన రాజు,జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా

పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి, జిల్లా ఉద్యా నవన అధికారి జి. మరియన్నా, డిపిఓ హరిప్రసాద్, ఎస్సీ,బిసి, ఎస్టీ, మైనార్టీ అధికారులు శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్ కృష్ణవేణి, సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హన్మనాయక్, వెల్ఫేర్ అధికారిని సబిత, సివిల్ సప్లై అధికారి రమేష్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రజిత, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాజేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ క్లబ్ జిల్లా డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ సీమకుర్తి మనోహర్‌ని సన్మానిస్తున్న వాసవి క్లబ్ వైరా ప్రతినిధులు.

భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తిని సన్మానిస్తున్న వాసవి క్లబ్ వైరా ప్రతినిధులు

## జీహెచ్ఎంసీ , జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సిద్ధం కావాలి

విశ్వంభర. మహేశ్వరం.: జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసిలో కలిసిన డివిజన్లు, మహే శ్వ రం, కందుకూరు మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీలకు బరిలో నిలిచే నాయకులు తమ పేర్లను తుక్కుగూడ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన నాయకులు తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని కేఎల్ఆర్ సూచించారు. వచ్చే ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల విజయంలో సర్పంచులదే కీలక పాత్ర ఉంటుందన్నారు. కొత్త ఏడాది సందర్భంగా కలిసిన నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు. రిజర్వేషన్ల ప్రకారం బీసీ, ఎస్సీ ఎస్టీ , జనరల్ అభ్యర్థులు పేర్లు ఇవ్వాలని లక్ష్మారెడ్డి సూచించారు. ఎన్నికల్లో పని చేసే యువకులు, పార్టీ నేతలను ఇన్చార్జులుగా పంపిస్తామని కిచ్చెన్న తెలిపారు.అన్ని ఎన్నికల్లో విజయం సాధించే నాయకులను ఎంపిక చేయాలని మండల, డివిజన్ లీడర్లకు కేఎల్ఆర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఎక్స్ రే ప్రోగ్రాం

విశ్వంభర, త్రిపురారం

త్రిపురారం మండల కేంద్రం లోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురారం నందు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఎక్స్రే కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా మండల పరిధిలోని 112 మందికి చెస్ట్ ఎక్స్రేలు నిర్వహించగా ఇందులో 15 మందికి టిబి వ్యాధి ఉన్నట్టుగా నిర్ధారణ అయినది. ఇట్టి మిషన్ ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా 18 లక్షలు పెట్టి నల్లగొండ జిల్లా ప్రజల ఆరోగ్య సమస్యల నిర్ధారణ కోసం ఉచితంగా ఇప్పించడం జరిగింది.. ఈ మిషన్ ను జిల్లావ్యాప్తంగా తిప్పుతూ సోమవారం రోజున త్రిపురారం మండలానికి రావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంజయ్ , నోడల్ పర్సన్ పుట్ట గోపాల్ రెడ్డి , పి పి ఎం శ్రీనివాస్ గారు ఎస్ టి ఎస్ నాగిరెడ్డి ఎస్ టి ఎల్ ఎస్ వెంకన్న ఎక్సరే టెక్నీషియన్ లెనిన్ ల్యాబ్ టెక్నీషియన్ నలినీకాంత్ సిహెచ్ఓ వెంకయ్య హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ గారు హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆరోగ్య కేంద్రం సిబ్బందికీ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వైద్యాధికారి సంజయ్ తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

విశ్వంభర,కేసముద్రం:

మున్సిపాలిటీ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవనీ ఏఎస్ఐ ధర్మ నాయక్ అన్నారు. కేసముద్రం పోలీస్, మున్సిపాలిటీ అధికారులు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని తో పాటు తహదారులపై ఉన్న పండ్ల బండ్లు, కూరగాయల బండ్లను ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీసివేయాలని తెలిపారు, అదేవిదంగా బ్యాంకులు, హోటల్స్, దుకాణాల ముందు వాహనాలు నిలిపితే చర్యలు ఉంటాయని, ఈ నిబంధనలు నేటి నుండి అమలు జరుగనున్నాయని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారికీ నోటీసులు జరిచేస్తామని తెలి పారు. ఈకార్యక్రమంలో నాయకులు నాయకులు సుందర్ వెం కన్న, రామ్మడుగు ధర్మ చారి, కానిస్టేబుల్ వెంకన్న, మున్సిపా లిటీ సిబ్బంది సినియర్ అసిస్టెంట్ కిషోర్, భాస్కర్, లక్ష్మణ్ ఉన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలలో శ్రీరామగిరి కవులకుఘన సన్మానం

విశ్వంభర,నెల్లికుదురు:

మానుకోట జిల్లా శ్రీరామగిరి కి చెందిన ఆధునిక వచన భావకవులు బొమ్మిడి వినోద్ రెడ్డి,చకిలం లక్ష్మనరసింహారావులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్వహించిన 3వ, ప్రపంచ తెలుగు మహాసభలలో ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జనవరి, 3,4,5,తేదీలలో జరిగిన మహాసభల కవి సమ్మేళనం లో పాల్గొని తెలుగు భాష పుట్టు పూర్వోత్తరాలు,మాతృభాష గొప్పతనాన్ని, తమ కవితల ద్వార రాగ రంజితమైన మెలుకువలతో తెలుగు భాష ఒరవడిని,తమదైన శైలిలో నింగి,నేల, సప్త సముద్రాలు దాటి ప్రపంచాన్నే పలకరిస్తున్న తెలుగు భాష అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.దీంతో కవులు వినోద్ రెడ్డి, లక్ష్మనరసింహారావు లకు సహస్ర అవధాని గరిమల్ల వర ప్రసాద్ చేతుల మీదుగా కాశీస్య పథకాలతో శాలువా, సన్మాన పత్రాలతో ఘన సన్మానం జరిగింది.ఈ సందర్భంగా శ్రీరావ ిగిరి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామస్థాయి నుంచి ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొని సన్మానం పొందడం గర్వకారణమని అభినందించారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి..

విశ్వంభర, నాగారం:

వాహనదారులు ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట ్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని నాగారం ఎస్ ఐ చిరంజీవి అన్నారు. జిల్లా ఎస్పీ నర్సింహ ,డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం రోడ్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని జనగాం సూర్యాపేట ప్రధాన రహదారి365 బి పై వాహన దారులకు హెల్మెంట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేసి ప్రాణాలు కోల్పోతే కుటుంబాలు రోడ్డు న పడతాయని అన్నారు. తాగి వాహనాలు నడపవద్దని అని హెచ్చరించారు. తాగి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మందుల వెంకటయ్య, కానిస్టేబుల్ శ్రీకాంత్, నరసింహ, శ్రీనివాస్ యువరాజ్ వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

## సి ఎఫ్ ఐ ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమం

విశ్వంబర, త్రిపురారం:

మిర్యాలగూడ సి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ , సైబర్ క్రైమ్ , కేవైసీల, లోన్ల గురించి, మరియు బ్యాంకు సంబంధించి అన్ని వివరాలపై అవగాహన కల్పించడం జరిగింది. త్రిపురారం గ్రామపంచాయతీ సర్పంచ్ త్రిపురారం గ్రామంలో ఎంతమంది 18 వయసు సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఎస్బీ వై ఇన్సూరెన్స్ తన సొంత నిధులతో ప్రతి ఒక్కరికి చేస్తానని చెప్పి ఈ ప్రోగ్రాం లో తెలియజేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం కి నూతనంగా ఎన్నికైనటువంటి త్రిపురారం గ్రామ సర్పంచి లక్ష్మ కృష్ణ మరియు ఉప సర్పంచ్ మనమ్మ ,పంచాయతి సెక్రటరీ రాజు, అదేవిధంగా ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ తులసి శర్మ గారు, మరియు గ్రామీణ బ్యాంకు మేనేజర్ స్వామి నాయక్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ వంశి, శ్యామ్. నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుండి స్వేచ్ఛ భారత్ మరియు ఆశ వర్కర్లు అంగన్వాడీ మేడం గార్లు ఐపి ఏపిఎం నాగేందర్ ,సి సి బాలు నాయక్ వి ఓ ఏ గార్లు వార్డు నంబర్స్ మిర్యాలగూడ పడిశల సైదులు, మాతంగి అనిల్ కుమార్, చెరుకు రాదా పాల్గొన్నారు.

## కవి వినోద్ రెడ్డికి వాజ్ పేయి పురస్కారం

విశ్వంభర, నెల్లికుదురు:

మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఆధునిక వచన భావ కవి, జానపద కళాకారుడు వివేకానంద సాంస్కృతిక సమితి అధ్యక్షులు బొమ్మిడి వినోద్ రెడ్డిని వాజ్ పేయి పురస్కారం వరించింది. మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొనివందేమాతరం ఫౌండేషన్ తొర్రూరు ఆధ్వర్యంలో అ జాత శత్రువుకు అక్షర నీరాజనంః కవి సమ్మేళనంలో అటల్ బిహారీ వాజ్పేయి పై వినోద్ రెడ్డి తన కవిత్వంతో ప్రేక్షకులకు,కవులకు,కళాకారులకు వీనులవిందు చేశారు.దీంతో అక్షర సేద్యం జాతీయ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు కస్తూరి పులేందర్, సిని గీత రచయిత మౌనశ్రీ మల్లిక్, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు భాషా శాఖ అధ్యక్షలు, తెలంగాణ సాహిత్య పరిషత్ అధ్యక్ష వడ్లూరి ఆంజనేయ రాజు చేతుల మీదుగా కవి వినోద్ రెడ్డి అటల్ బిహారీ వాజ్పేయి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లా డుతూ తనకు జరిగిన సత్కారాలకు పురస్కారాలకు శ్రీరామగిరి గ్రామస్తులు డా.ఆదూరి కళాధర్ రాజు ప్రోత్సాహం, వృద్ధులం ఉందని చెప్పారు.

## కార్పొరేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

విశ్వంభర, మిర్యాలగూడ:

కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.విద్యా సంవత్సరం పూర్తి కాకముందే పూర్తి ఫీజులు కట్టాలని విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తూ రికార్డ్స్ ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నయని ఇలా వేధింపులకు గురి చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాంపల్లి లోని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేకపోవడం వల్ల కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తునాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజులు మొత్తం ఒకే సారి కట్టాలని ఒత్తిడి చేసే కళాశాలలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణా ఆదిత్య గారు సానుకూలంగా స్పందించినట్లు లింగం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ ఉన్నారు.

## మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

విశ్వంభర, నిజామాబాద్:

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో సోమవారం గ్రామంలో ప్లాస్టిక్ వస్తువులు బొట్టు బిల్లలు అమ్ముకుంటూ తిరిగే ఒక మహిళ పోతుగంటి మల్కావ అనే మహిళ తన ఇంటి కి వెళ్లి ఒంటరిగా నిలబడడం చూ సి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని ఎత్తుల్లినట్లు బాధితులు తెలిపారు. బాధితులు పోతుగంటి గంగారం ఇచ్చిన ఫిర్యాదు .ఇదే విషయంపై ధర్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి ఘటనలు పొనవృతం కాకుండా గ్రామస్తులు గట్టిగా ఏర్పాటు చందిగా పోలీసులను గ్రామస్తులు కోరుతున్నారు. పోలీస్ నిఘా వైఫల్యం వల్లనే ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పెట్రోలింగ్ ఉమ్మరంగా చేసి ఇలాంటి దొంగతనాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరారు. అధికారులు వెంటనే స్పందించి దొంగలను పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

## ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలి

విశ్వంభర,సూర్యాపేట:

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికా రులు తప్పనిసరిగా హాజరు కావాలని, వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అలాగే రాష్ట్ర స్థాయి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 26 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారి 8, డి డబ్ల్యు ఓ 5, డి ఆర్ డి ఏ 3 మిగిలిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీఓ వేణు మాదవ్, ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, మహిళా సంక్షమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్, సిపిఓ కిషన్ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ గా వి సునీత

విశ్వంభర,సూర్యాపేట:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సూర్యాపేట డిపో మేనేజర్ గా వి.సునీత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె సత్తుపల్లి డిపో నుండి సూర్యాపేటకు బదిలీపై వచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి:ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

విశ్వంభర, సదాశివపేట:

సదాశివపేటపట్టణంలోమున్సిపల్ ఎన్నికల సందర్భంగా సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న అధ్యక్షతన పట్టణంలోని 26 వార్డు నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు... కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డిఎమ్మెల్యే చింతాప్రభాకర్ హాజరై దిశ నిర్దేశం చేశారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట మున్సిపాలిటీలో బీఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఎమ్మె ల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుళ్లాలని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని గుర్తు చేసారు. నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.అధికారం లేదని అధైర్య పడాల్సిన పనిలేదు అని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. రిజర్వేషన్ ఏంవచ్చిన ఐక్యంగా కలసి పని చేసుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు.సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, కొత్త గొల్ల కృష్ణా, కోడూరు అంజయ్య కోడూరు రమేష్, పట్టణ వార్డు ముఖ్యులు , మాజీ కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## వెనిజులాపై అమెరికా దాడిని ఖండిస్తూ సీఐటీయూ నిరసన

విశ్వంభర, ముషీరాబాదు :

వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాద దాడిని, ఆ దేశ అధ్యక్షుడు మధురోతో పాటు ఆయన భార్యను కిడ్నాప్ చేయడాన్ని ఖండిస్తూ సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ముషీరాబాదు గోల్కొండ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు మాట్లాడుతూ, ఒక స్వతంత్ర దేశంపై దాడి చేయడం, అధ్యక్షుడిని కిడ్నాప్ చేయడం అమెరికా నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. యుద్ధాలు మానవ సమాజాన్ని నాశనం చేస్తాయని, ఈ దాడులు ఇతర దేశాలకు కూడా విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అమెరికా చర్యలను భారత ప్రభుత్వం ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ నాయకులు ఎం. దశరథ్, జె. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకం గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా రెడ్డి

విశ్వంభర. మహేశ్వరం: కందుకూరు మండలం గూడూరు గ్రామములో నర్రా రవికుమార్ స్థాపించిన స్మార్ట్ గ్రీన్ ఆక్వాక ల్చర్ లిమిటెడ్ రాస్ ఆక్వా కల్చర్ ఫార్మ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సందర్శించి చేపల పెంపకం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే .సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే ఇన్స్టిట్యూట్ఎండి నర్రా రవికుమార్ దంపతులు సబితా ఇంద్రారెడ్డికి మెమోంట్ తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.